**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**ప్రచురణార్థం/ ప్రసారార్థం :** **తేది : 18 ఏప్రిల్, 2020.**

## వలస కూలీ మరణం కూలీల్లో తీవ్ర ఆందోళన

కర్నూలు జిల్లా దేవనకొండ మండలం నేలపడమర్రి గ్రామానికి చెందిన వలస కూలీ బోయ రంగడు దారి మధ్యలో మరణించాడు. 30మంది గుంటూరు జిల్లా అచ్చంపేట మండలం కొత్తపల్లి గ్రామానికి కర్నూలు జిల్లా నుండి మిర్చి కోత నిమిత్తం వచ్చారు. అర్థంతరంగా ప్రకటించిన లాక్‌డౌన్ మూలంగా కొత్తపల్లి గ్రామంలో చిక్కుకుపోయారు. కూలీలకు పనిలేదు, రవాణా సౌకర్యం లేదు. ఈ నేపథ్యంలో కాలి నడకన బయలుదేరి మెయిన్ రోడ్డును తప్పించుకుంటూ అచ్చంపేట మండలం నుండి కారంపూడి మండలం దాటి బొల్లాపల్లి మండలం రావులాపురం ప్రాంతంలో పోలీసులు అడ్డగించారు. వెనుదిరిగి వెళ్ళాలని ఒత్తిడి చేశారు. ఈ అనిశ్చితి పరిస్థితిలో బోయ రంగడు అనే వలస కూలీ మరణించాడు. పోలీసులు కూలీలను తిరిగి కొత్తపల్లి గ్రామానికి తరలించారు. ఈ ఘటన మూలంగా వలస కూలీల్లో తీవ్ర విషాధం అలముకున్నది.

లాక్‌డౌన్ మూలంగా వలస కూలీల వేతనాలు ఈ కొత్తపల్లి గ్రామంలో రూ.350ల నుండి రూ.200-250లకు పడిపోయింది. రైతులు మార్కెట్‌కు తీసుకెళ్ళే అవకాశం లేకపోవడం, వలస కూలీలకు స్వగ్రామాలకు వెళ్ళేదానికి రవాణా సౌకర్యం లేకపోవడం కూలి పడిపోవడానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే వలస కూలీలను ఆదుకోవడానికి నిర్దిష్ట చర్యలు ప్రకటించాలి. చనిపోయిన కుటుంబానికి ఎక్స్‌గ్రేషియో రూ.10 లక్షలు ఇవ్వాలి. వలస కూలీలందర్నీ స్వగ్రామాలకు చేర్చాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి